



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com


19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 07 నవంబర్ 2025


# నీటి విడుదల నిలిపి వేయాలి

## జిల్లా కలెక్టర్..... హైమావతి



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

కొండపోచమ్మ సాగర్ జలాశయం నుండి జగదేవ్ పూర్ మండలం, భువనగిరి ప్రాంతాలకూ విడుదల చేసే డెలివరీ కెనాల్ నీటి విడుదల ఆపివేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి నీటి పారుదల శాఖ అధికారులను గురువారం రోజున ఆదేశించారు. డెలివరీ కెనాల్ గేట్ లలో సాంకేతిక లోపం తలెత్తడం వల్ల గేట్లు మూసివేత జరగడం లేదనీ నీటిపారుదల శాఖ అధికారులు తెలిపగానే జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ నెల 5 నాడు రాత్రి డెలివరీ కెనాల్ పరిశీలించి ఇరిగేషన్ డిఈ, ఏఈ లు ప్రయత్నించిన మూతపడకపోగా జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర నీటి పారుదల అధికారులు బృందం కొండపోచమ్మ సాగర్ జలాశయ డెలివరీ కెనాల్ ను పరిశీలించి మూసివేయడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేసి సాంకేతిక లోపం గల కారణాలను గుర్తించి తక్కువ సమయంలో మూత పడేలా చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. గేట్లు తెరవడానికి మూయడానికి భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం కొండ పోచమ్మ సాగర్ కట్ట వెంబడి గల ముంపు ప్రాంతాన్ని పరిశీలించి పరిష్కారానికై ప్రణాళిక సిద్ధం చెయ్యాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ చంద్రకళ, ఇరిగేషన్ శాఖ

మిగతా 2 లో..

# రుచికరమైన భోజనం అందించాలి.....

**పాఠశాల మైదానం శుభ్రంగా లేదని స్కావెంజర్స్ ప్రధానోపాధ్యాయునిపై ఆగ్రహం....**

**జిల్లా కలెక్టర్ కె.హైమావతి...**

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**

.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను గురువారం జిల్లా కలెక్టర్ కె.హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వంటగదిలో ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారమే ఆలుగడ్డ టమాటా పప్పు,బిర్యాని రైస్ వండినట్లుగా వంట



# విద్యారంగంలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక అవార్డులు



## గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ది మాస్టర్ మైండ్స్,ఓక్‌లీ ఇంటర్నేషనల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ చైర్మన్ రాజు సంగాని

**పటాన్ చెరు మేజర్ న్యూస్......**

నాలుగు దశాబ్దాలపాటు విద్యారంగానికి చేసిన అంకితభావ, విశిష్ట సేవలకు, అలాగే గణిత బోధనలో చేసిన వినూత్న మార్పులకు గుర్తింపుగా ది మాస్టర్ మైండ్స్ స్కూల్స్, ఓక్‌లీ ఇంటర్నేషనల్ స్కూల్స్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ చైర్మన్ డా. రాజు సంగాని ప్రతిష్ఠాత్మక గౌరవాలు అందుకున్నారు. ఇటీవల డా. రాజు సంగాని కి "విజనరీ ఎడ్యుకేషన్ లీడర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు లభించగా, అమెరికాలోని మేరీలాండ్ స్టేట్ యూనివర్సిటీ నుండి గణితశాస్త్రంలో డాక్టరేట్ పట్టా ప్రదానం చేయబడింది. ఈ అవార్డులు ఆయన గత 40 సంవత్సరాలుగా విద్యారంగానికి చేసిన అంకితభావ సేవలకు, అలాగే గణిత బోధనలో చేసిన వినూత్న మార్పులు,విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ గౌరవాలు( అవార్డులు) అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను డా. రాజు సంగాని దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. డా. రాజు సంగాని విజయం ఆయన విద్యారంగానికి చేసిన నిరంతర కృషి, సమగ్ర విద్యా రంగం పట్ల ఉన్న దృష్టికోణానికి ప్రతీకగా నిలిచాయని, పలు సంస్థల నుంచి అవార్డులు అందుకోవడం పట్ల గవర్నర్ అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోవడం పట్లా ఆ సంస్థ డైరెక్టర్ అచ్చి నాగరాజు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యా సంస్థల డైరెక్టర్లు సునీత, హరి పాల్, సాయి పాల్గొన్నారు.





# విద్యార్థులకు ఎలాంటి లోటు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే



## కలెక్టర్ హైమావతి

కొండపాక మేజర్ న్యూస్....

విద్యార్థులకు విద్యతోపాటు భోజనంలో కూడా ఎలాంటి లోటురాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు గురువారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి లోని జిల్లా ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సంచి చేశారు మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు వంటగదిలోని బిరియాని ఆళ్లగడ్డ టమాట కూర చేయడంతో వాటిని పరిశీలించారు నాణ్యతలో కూరగాయలు చక్కగా లేవని నాణ్యమైన భోజనాలు విద్యార్థులకు అందించవలసిన బాధ్యత వంట సిబ్బంది చూసుకోవాల్సిన బాధ్యత అని వారికి సూచించారు విద్యార్థులు పాఠశాలలో పెట్టిన భోజనాన్ని వదలకుండా పూర్తిగా తినాలని అన్నం పరబ్రహ్మ స్వరూపమని విద్యార్థులకు సూచించారు అనంతరం ప్రాంగణంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు పౌష్టికాహారాన్ని సరిగా అందించాలని ఆమె సూచించారు బాలింతరకు పిల్లలకు అందించవలసిన భోజనం బాలామృతం ఇతరత్రా అన్ని వసతులు కల్పించాలని ఇబ్బంది ఆదేశించారు

# నీటి విడుదల నిలిపి వేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు ఎస్ఈ లక్ష్మణ్, సిఈ శివ ధర్మ తేజ, ఈఎన్ సి జెనరల్ హమ్జత్ ఉస్సేన్, ఈఈ శ్రీనివాస్, డిఈ, ఏఈ, తహసిల్దార్లు తదితరులు ఉన్నారు.



# రుచికరమైన భోజనం అందించాలి...

(మొదటి పేజీ తరువాయి..)

సిబ్బంది. కలెక్టర్ కి తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తూ బిర్యాని కూరల్లో నాణ్యత పెంచాలని విద్యార్థులకు రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలో పిల్లల హాజరు బియ్యం వంట సరుకులు అందించాలని వంట ప్రక్రియను తనిఖీ చెయ్యాలని ప్రధానోపాధ్యాయులు ను ఆదేశించారు. పాఠశాల మైదానంలో ఆకులు లో శుభ్రంగా లేదని పాఠశాల ఇంత అపరిశుభ్రంగా ఉంటే ఏం డ్యూటీ చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు స్కావెంజర్స్ పైన ఆగ్రహం వ్యక్తం చేసి యాక్షన్ తీసుకోవాలని డి ఈ ఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.

# యూరిక్ యాసిడ్ ఎందుకు పెరుగుతుందో తెలుసా?

శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం వల్ల అనేక వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. అసలు శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి ఎందుకు పెరుగుతుంది? దానిని ఎలా నియంత్రించాలి అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.. ఆహారపు అలవాట్లు సరిగా లేకపోతే శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరుగుతాయని డాక్టర్ సుభాష్ వివరిస్తున్నారు. ఇది అధిక ప్రోటీన్ ఆహారాలు, అధిక ఎర్ర మాంసం వినియోగం వల్ల కూడా పెరుగుతుంది. శరీరంలో ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నమైనప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. ఇది సాధారణంగా మూత్రం ద్వారా విసర్జించబడుతుంది. అయితే మనం అధిక ప్రోటీన్ ఆహారాలు తీసుకున్నప్పుడు మూత్రపిండాలపై ఒత్తిడి పెరుగుతుంది. అప్పుడు మూత్రపిండాలు దానిని పూర్తిగా తొలగించకుండా నిరోధిస్తుంది. దీంతో అది రక్తంలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిలను పెంచే ఆహారాలు రెడ్ మీట్, మటన్, కిడ్నీ బీన్స్, పప్పులు, కాలీఫ్లవర్, పుట్టగొడుగులు, పాలకూరలో ప్యూరిన్లు అధికంగా ఉంటాయి. ఈ ఆహారాలను అధికంగా తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరుగుతాయి. అలాగే చక్కెర పానీయాలు, ఆల్కహాల్, బీర్ కూడా యూరిక్ యాసిడ్ స్థాయిలను పెంచుతాయి. ఈ ఆహారాలను ఎక్కువగా తినడం వల్ల డీహైడ్రేషన్ కు దారితీస్తుంది. అంటే శరీరం తగినంత మూత్రాన్ని ఉత్పత్తి చేయదు. దీంతో శరీరం నుంచి యూరిక్ యాసిడ్ విసర్జించబడదు. అలాగే కుటుంబ సభ్యులలో ఎవరికైనా యూరిక్ యాసిడ్ పెరిగే ధోరణి ఉంటే ఇతర సభ్యులకు కూడా ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు హామీ ఇచ్చిన జగ్గారెడ్డి

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్



... గురు నానక్ 556 వ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణం లోని గురుద్వార ను సందర్శించిన జగ్గారెడ్డి డోలక్ వాయిస్తూ భజన్ లో పాల్గొన్న జగ్గారెడ్డి గురు ద్వారా కు వెళ్ళే దారి లో రోడ్ పై కమాన్ ఏర్పాటు చేయాలని, సిఖ్ ల కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరిన సర్దార్ లు కమాన్ డిజైన్ రెడీ చేసుకోండి... నేను కట్టిస్తాను అని తెలిపిన జగ్గారెడ్డి మీకు కావల్సిన పనుల వివరాలు అందిస్తే అన్నీ చేయడానికి సిద్దంగా ఉన్నానని జగ్గారెడ్డి తెలిపారు.



# ఘనంగా సదర్ సమ్మేళనం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్

సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో బుధవారం రాత్రి లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సదర్ సమ్మేళనం నిర్వహించారు. పోతులను అలంకరించి డిజె సౌండ్, బ్యాండ్ లతో కాలనీలో ఊరేగించారు. అనంతరం ఆటో స్టాండ్ వద్ద పోతుల విన్యాసాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లు శ్రీధర్ రెడ్డి, కోడూర్ రమేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా సదర్ ఉత్సవాన్ని నిర్వహిస్తున్న లడ్డు యాదవ్ బృందాన్ని అభినందించారు. ఉత్సవాలకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విద్యాసాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెద్ద గొల్ల శ్రీహరి, బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్, కొత్త గొల్ల సోమశంకర్, మంబిగారి ఆంజనేయులు, కాజా పాషా, నాసిర్, గొల్ల విజయ్ కుమార్, నందు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం జి ఎన్ ఆర్ ఈ జె ఏ ఆధ్వర్యంలో గ్రామసభ.

వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.

వట్టిపల్లి మండలంలోని షాహెద్ నగర్ ,గట్టుపల్లి, గ్రామంలో గురువారం నాడు ఎంజిఎన్ఆర్ఈజిఎ వారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించినారు .20 25బి2026 సంవత్సరానికి గాను, గ్రామము, గ్రామ శివారులో, ఏ ఏ పనులు చేపట్టవలయునొ ఎపిఒ శ్యామ్ వివరంగా చర్చించినారు. టి ఎవిజయ్ కుమార్ మాట్లాడుతూ !శివారులో పొలాల వద్దకు రోడ్డు వేసుకోవచ్చు నన్నారు .అదే విధంగా మేకలు, గొర్రెలు ,కోళ్ల షెడ్లు నిర్మించుకోవచ్చు అన్నారు. సుమారు 65 వేల నుండి లక్ష రూపాయల వరకు శెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు .ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రూపాయలు 45వేల నుండి 60 వేల వరకు ఉపాధి హామీ పథకం ద్వారా అందిస్తామన్నారు. పొలాలలో గండ్లు పడినచోట రాయితో గండి కట్టలు నిర్మిస్తామన్నారు .పొలాలలో రాళ్లు యేరడం, కాలువలు నిర్మించవచ్చు .పై పనులు చేయించుకునే రైతులు, వారి ఆధార్, భూమి పాస్ బుకుజిరాక్స్ గ్రామ కార్యదర్శికి ఇవ్వవలెను. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి ,ఏపీ ఓ శ్యామ్ టి ఏ విజయ్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**సిద్దిపేట ప్రతినిధి/కోహెడ, మేజర్ న్యూస్......**

పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ప్రత్యేక తరగతుల సందర్భంగా నెల రోజుల పాటు సాయంత్రం పూట అల్పాహారాన్ని అందించడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వర్కోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. కృష్ణవేణి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కేంద్రానికి చెందిన దాత సిరికొండ భూశంకర్ చారి నెల రోజులకు సరిపడా అల్పాహారానికి అవసరమైన డబ్బులను సమకూర్చారు. దీంతో గురువారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని చెప్పారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో దాతలను స్ఫూర్తిగా తీసుకొని పేద విద్యార్థులకు అండగా నిలవాలని సూచించారు. దాత భూశంకర్ చారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్. రామ చంద్రారెడ్డి, సంగు రామకృష్ణ, ఉపేందర్, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్ల సమస్యలను పరిష్కారం చేస్తాం...

## గుంతల రోడ్లను పరిశీలించిన.. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్..





**దుబ్బాక /మిర్ దొడ్డి మేజర్ న్యూస్:...**

దుబ్బాక నియోజక వర్గ పరిధిలో మిరుదొడ్డి మండల పరిధిలోని అందే గ్రామానికి చెందిన జేఏసీ నాయకులు వివిధ పార్టీలకు చెందిన అఖిలపక్షం నాయకులు కలిసి మారుమూల ప్రాంతం అయిన అందే గ్రామానికి రోడ్లు వేయాలని ఇటీవల పలు శాఖల అధికారులను కలిసి వినతి పత్రం అందజేయగా గురువారం రోజున రోడ్లు భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రోడ్ల పరిశీలనకై విచ్చేసి సిద్దిపేట నుండి దౌల్తాబాద్ ఎక్స్ రోడ్ నుండి అందె గ్రామం వరకు గ్రామస్తులు తో కలసి నడుచుకుంటూ గుంతలమయమైన రోడ్డును పరిశీలించారు. ఈ రోడ్ల దుస్తిని చూసి త్వరలోనే పరిష్కారం చేస్తాం అని హామీ ఇచ్చారు. జేఏసీ నాయకులు మారుమూల ప్రాంతం గ్రామమైన అందే గ్రామానికి గత ఇరువై సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వేసిన రోడ్లు తప్ప సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రోడ్లు వేయకపోవడం పాత రోడ్లన్నీ పూర్తి గుంతల మయం అవ్వడంతో గ్రామం నుండి ప్రతిరోజు సిద్దిపేట జిల్లా కేంద్రానికి ఉన్నత చదువుల కోసం కళాశాలకు వెళుతుంటే సరైన సమయానికి బస్సులు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నతన్నారు. గ్రామంలోని గర్భిణులు బాలింతలు వృద్ధులు హాస్పిటల్ లోకి వెళ్దామంటే అంబులెన్సు రోడ్డు బాగాలేక రాకపోవడంతో వైద్యానికి నోచుకోలేకపోతున్నారని అన్నారు. గ్రామంలో రైతులు పండించిన ఆకుకూరలు కూరగాయలు అత్యధికంగా పండించినప్పటికీ రోడ్డు రవాణా వ్యవస్థ సరిగ్గా లేనందువల్ల పండించిన కూరగాయలు సరైన సమయానికి మార్కెట్ కు తరలించకపోవడం వల్ల నష్టపోతున్నామని తమ గోడును తెలియజేశారు. గ్రామస్తుల సమస్యలను పరిష్కరించి వెంటనే రోడ్డు వేయాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ వారాల రాజు కుమార్ బుంగరి సత్తయ్య చుక్క శంకర్ అందె ప్రవీణ్ కదారి యాదగిరి పర్శరాములు పోచయ్య, సంతోష్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతునికుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన దేవేందర్ రెడ్డి

**కొండపాక మేజర్ న్యూస్.....**

కొండపాక గ్రామానికి చెందిన నాచారం వెంకటయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని గ్రామానికి చెందిన డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి 10000 రూపాయలు ఆర్థిక సాయం వారి కుటుంబానికి అందజేశారు వెంకటయ్య గత కొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికి పెద్దది కైనా ఆయన మృతి చెందడంతో విషయం తెలుసుకున్న దేవేందర్ రెడ్డి వెంటనే స్పందించి స్థానిక నాయకులచే ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయవలసిందిగా తెలిపారు ఇంటికి పెద్ద దిక్కున వెంకటయ్య మృతితో వారి కుటుంబం వీధిన పడ్డదని ఇలాంటివారిని ఆదుకోవడంలో ఎవరైనా ఆదుకోవచ్చని ఆయన అన్నారు

# ఈనెల 9న జరిగే ఏం అర్ పి ఎస్ ఎం ఎస్ పి..



**దుబ్బాక మేజర్ న్యూస్:...**

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బి అర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసనగా ఈనెల 9న ఉమ్మడి మెదక్ జిల్లా ఏం అర్ పి ఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల సమావేశాన్ని జయప్రదం చేయాలని దుబ్బాక మండల కేంద్రంలో ముఖ్య సమావేశ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముక్కపల్లి రాజు మాదిగ మాట్లాడుతూ ఈనెల 17 న ఢిల్లీలో జరిగే బి అర్ గవాయి పై జరిగిన దాడికి న్యాయం కొరకు నిరసనగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ మాట్లాడుతూ బి అర్ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా న్యాయం కొరకు పోరాడుతు ఢిల్లీలో ఈనెల 17న నిరసన కార్యక్రమానికి ప్రతి ఒక్క దళిత బిడ్డ వచ్చి పాల్గొనవలసిందిగా కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ ఇస్తారీగల్ల ఎల్లం మాదిగ ఏం అర్ పి ఎస్ సీనియర్ నాయకులు జింక కనకయ్య మాదిగ ఏం ఎస్ పి దుబ్బాక మండల ఉప అధ్యక్షులు చెక్కపల్లి మహేష్ మాదిగ ఏం ఎస్ పి దుబ్బాక మండల ఉప అధ్యక్షులు జనగామ విజయ్ మాదిగ ఏం అర్ పి ఎస్ దుబ్బాక మండల ఉపాధ్యక్షులు జనగామ నవీన్ మాదిగ ఇస్తరిగల్లా మల్లేశం మాదిగ కాజీపూర్ కార్తీక్ మాదిగ మరాఠీ కుమార్ సంపత్తి రాజేందర్ మాదిగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇంటర్ విద్య కీలకమైనది

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

విద్యార్థి దశలో ఇంటర్ విద్య చాలా కీలకమైనదని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి(డీఐఈవో) రవీందర్ రెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్లో బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, అక్కెనపల్లి మోడల్ స్కూల్, నర్మెట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం డీఐఈవో రవీందర్ రెడ్డి తనిఖీ చేశారు. ఆయా కళాశాలల్లో రికార్డులను, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను, తరగతి గదుల్లో విద్యా బోధనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు బాగా ప్రిపేర్ కావాలని చెప్పారు. విద్యార్థులు 100 శాతం కళాశాలకు హాజరు అయ్యేలా తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ ఆదేశాల మేరకు కళాశాలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల అకాడమిక్ కార్యక్రమాలతో పాటు, విద్యార్థులు పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవుతున్నారు అనే అంశంపై ప్రత్యేక దృష్టి నిలిపినట్లు తెలిపారు. విద్యార్థులు శత శాతం తరగతులకు హాజరయ్యే విధంగా వారిలో ప్రోత్సాహం నింపేందుకు తనిఖీ చేపట్టామని చెప్పారు. కళాశాలల మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.56 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. వీటిలో నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.14 లక్షల నిధులను కేటాయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు శివకోటి, అక్కనపల్లి మోడల్ స్కూల్ ప్రధానాచార్యుడు జానయ్య, నర్మెట కేజీబీవీ ఎస్ఓ పద్మ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



# నవీన్ యాదవ్ కు ప్రజల్లో అపూర్వ స్పందన...

**షేక్ పేట్ లో సిఎం రేవంత్ రెడ్డి రోడ్ షో...**
**దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి...**
**ఆధ్వర్యంలో భారీగా తరలిన ప్రజలు...**
**కాంగ్రెస్ గెలవడం ఖాయమని ధీమా..**

**దుబ్బాక మేజర్ న్యూస్:...**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని షేక్ పేట లో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో కు టీ పీ సీ సీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి కొండా సురేఖ అజారుద్దీన్ తదితరులతో కలిసి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.శ్రీనివాస్ రెడ్డి కి ఇంచార్జి ఇచ్చిన 4,5,6,7,8 వ వార్డు షేక్ పేట డివిజన్ల నుంచి భారీగా ప్రజలు తరలి వెళ్లారు.సమావేశానికి తరలి వెళ్లే ముందు చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లిహిల్స్ షేక్ పేట్ డివిజన్ పరిధిలో భారీగా తరలి వచ్చి స్వచ్ఛంధంగా ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఎక్కడ వెళ్లిన అపూర్వ స్పందన లభిస్తుందని అన్నారు. నవీన్ యాదవ్ ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ జూబ్లిహిల్స్ లో భారీ మెజార్టీ తో విజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో షేక్ పేట కాంగ్రెస్ శ్రేణులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపి నిండు నూరేళ్ల జీవితన్ని నాశనం చేసుకోవద్దు...

**రేణుకమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి...**

**వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసిన...**

**సిద్దిపేట సి పి విజయ్ కుమార్..**



**దుబ్బాక మేజర్ న్యూస్:..**

మద్యం సేవించి వాహనాలు నడిపి నిండు నూరేండ్ల జీవితాన్ని రోడ్డు ప్రమాదాల రూపంలో కోల్పోవద్దని వాహనదారులకు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని సిద్దిపేట సిపి విజయ్ కుమార్ అన్నారు. ి ద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని పెద్ద గుండవెల్లి గ్రామంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్



పర్యటించి రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో నిఘా నేత్రలను రేణుక ఎల్లమ్మ. ఆలయ చేర్మెన్ మహేష్ తో కలిసి ప్రారంభించారు. పాఠశాలలోవాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా సిపి విజయ్ కుమార్ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ మద్యం సేవించి వాహనాలు నడుపుతేరోడ్డుపై నడిచే వారికి కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి వారి నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ఇలాంటివి రాజీవ్ రహదారి తో పాటు ఇతర రహదారులపై కూడా మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే 10 వేల జరిమానా అనేది ఇప్పుడు వచ్చింది కాదు అని అన్నారు. 2019 లోనే చట్టంలో ఉంది అని అన్నారు.ఈ జీవోను న్యాయస్థానంలో ఇప్పుడు అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు వాహనదారులు పోలీసులకు సహకరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపకూడదు అని నా తరపున నా పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతే పదివేల జరిమానా వేస్తే పోలీసు వారికి ఏం రాదన్నారు. అందుకే ప్రజలందరు సహకరించాలని కోరారు. సి పి విజయ్ కుమార్ తో దుబ్బాక సి ఐ శ్రీనివాస్ దుబ్బాక ఎస్ ఐ కీర్తి రాజు పోలీస్ కానిస్టేబుల్ రాంజీ పోలీస్ సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్ క్యాషియర్ కొంద్ర యాదగిరి శాశ్వత కార్యదర్శి చందిరి దుర్గారెడ్డి ఉపాధ్యక్షుడు మల్లు గారి ప్రభాకర్ సభ్యులు రాళ్ల బండి ప్రవీణ్ కుమార్ గ్రామస్తులు బండారి రామచంద్రం గుండెల రవి పంజ సత్యం దండు రాజు చేపూరి శేఖర్ గౌడ్ గూడ శ్రీకాంత్ రెడ్డి బాయికాడి లక్ష్మణ్ బిట్ల భాస్కర్ బిట్ల పరశు రాములు రాళ్ల బండి సంపత్ బిట్ల శేఖర్ కోర్ల మహేష్ రెడ్డబోయిన మల్లేష్ రాళ్ల బండి కుమార్ పరికి రవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని జగన్నాథ్ పూర్ గ్రామానికి చెందిన నవీన్, రాజప్ప, కాశీనాథ్ వీరు గానుగాపూర్ దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా హల్లిఖేడ్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది కారు బులేరో వాహనం డికొన్న ఘటనలో నలుగురు నారాయణఖేడ్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామవాసులు మరణించిన విషయం తెలుసుకొని గురువారం వారి స్వగ్రామానికి విచ్చేసి మృతుల కుటుంబాలను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే బాధితుల కుటుంబాలతో మాట్లాడుతూ మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రభుత్వం తరఫున కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట జగన్నాథ్ పూర్ గ్రామవాసులు మరియు పెద్దలు, తదితరు ముఖ్య నాయకులు ఉన్నారు

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్ గిద్ద మండల పరిధిలోని పుసల్పాడ్ గేట్ దగ్గర ఉన్న విజయ కాటన్ మిల్ లో గురువారం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అంతరం ఎమ్మెల్యే సీసీఐ అధికారులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షపాతం ఎక్కువ ఉండడంతో పత్తి రైతులు తీవ్ర నష్టాలపాలు కావడం జరిగింది కావున పత్తిలో తేమ శాతం కొంచెం ఎక్కువ తక్కువ ఉన్న రైతులకు నష్టం జరగకుండా రైతులకు న్యాయం జరిగే విధంగా పత్తి కొనుగోలు కేంద్రాల యజమానులను మరియు సీసీఐ అధికారులు చూసుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి వారికి సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట సీసీఐ అధికారులు విజయ కాటన్ మిల్ యాజమాన్య బృందం, పండరి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# చిన్న చీమల వల్ల పెద్ద విషాదం

**మహిళ మృతి...**
**చీమల బాధ తట్టుకోలేక జీవితానికి ముగింపు...**
**చీమల సమస్యతో తీవ్ర మనస్థాపం...దారుణ నిర్ణయం...**
**ఘోర నిర్ణయం తీసుకున్న గృహిణి కుటుంబంలో విషాదం..**



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ వింత ఘటన చోటుచేసుకుంది. పట్టణ పరిధిలోని నవ్య హెూమ్స్ కాలనీలో నివాసముంటున్న మనీషా (25) చీమలకు భయపడి చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అమీన్పూర్ సిఐ నరేష్ వెల్లడించిన వివరాల ప్రకారం... నవ్య కాలనీలో నివాసం ఉంటున్న మనీషా 2022 సంవత్సరంలో మనీషా కి మంచిర్యాలవాసి అయిన చిందం శ్రీకాంత్ (35) తో వివాహం జరిగినది. మనీషా కు ఒక కూతురు హన్నిక (3) ఉంది. రెండున్నర సంవత్సరాల క్రితం ఉద్యోగరీత భార్య భర్తలు ఇద్దరు అమీన్పూర్ కు వచ్చి నవ్య హెూమ్స్ నందు నివాసం ఉంటున్నారు.. అయితే మనీషా కి చిన్నప్పటినుండి చీమలు అంటే భయం, ఆమెకు మైర్మో కోపో బియా అనే వ్యాధి ఉంది.మంగళవారం ఉదయం మృతురాలు భర్త శ్రీకాంత్ ఆఫీసుకు వెళ్లారు తిరిగి ఆయన సాయంత్రం ఆఫీసు నుండి ఇంటికి రాగ లోపల నుంచి గడియ పెట్టి ఉంది. స్థానికులను పిలిచి వారి సహాయంతో డోర్ ను పగలగొట్టి చూడగా సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని కనిపించింది. పక్కనే దొరికిన ఉత్తరంలో చీమలు నన్ను బ్రతకనివ్వడం లేదు ఇంట్లో చీమల సమస్యతో ఆందోళన చెందుతున్న అని తెలిపింది.చీమల వల్ల భరించడం నా వల్ల కాదు అంటూ అందుకే నేను చనిపోతున్నానని ఆ ఉత్తరంలో రాసి ఉంది. కూతురు హానికను జాగ్రత్తగా చూసుకోమని చెబుతూ వదిలి వెళు తున్నందుకు క్షమించాలి అని భర్తను వేడుకంది. అన్నవరం తిరుపతి హుండీలో రూ.1116/- లు వేయడంతో పాటు ఎల్లమ్మ తల్లికి ఒడిబియ్యం పోయాలని ఆ ఉత్తరంలో తెలిపింది మృతిరాలు మనిషా.సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



హద్నూర్ ఎస్సై సుజిత్

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హద్నూర్ ఎస్సై సుజిత్ అన్నారు. గురువారం నాడు మండలంలోని గణేష్ పూర్ గ్రామ శివారులో గల శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ స్కూల్ లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హద్నూర్ ఎస్సై సుజిత్ పాల్గొని మాట్లాడారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వామినారాయణ్ గురుకుల స్కూల్ అధ్యాపకు బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మనోజ్ రెడ్డి మార్కు రాజకీయం మళ్లీ చర్చలోకి

**ఎంపీటీసీగా మొదలై ఎంపీపీ కుర్చీ వరకు**
**చాతుర్యంతో చరిత్ర సృష్టించిన నేత**
**కొండాపూర్ మండల రాజకీయాల్లో మళ్లీ మనోజ్ ఫ్యాక్టర్ చర్చనీయాంశం**

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల రాజకీయాల్లో మళ్లీ ఒక ఆసక్తికర దశ ప్రారంభమవుతోంది. గత 15 ఏళు ్లగా స్థానిక సంస్థల రాజకీయాల్లో విశ్లేషకులకు అందని సమీకరణంగా మారిన రాజకీయాలు, ఈసారి కూడా చర్చనీయాంశంగా మారాయి.గత స్థానిక సంస్థల ఎన్నికల్లో మారేపల్లి ఎంపీటీసీ జనరల్ స్థానంగా ఉండగా, మండల ఎంపీపీ పదవి జనరల్ రిజర్వ్ చేయబడింది. ఆ సమయంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పట్లోళ్ల మనోజ్ రెడ్డి, అధికారంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ జెండా కింద బరిలోకి దిగారు. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు స్నేహితుడు పోటీ చేసినప్పటికీ, ఉత్కంఠ పోరులో మనోజ్ రెడ్డి విజయం సాధించి, ఏకంగా ఎంపీటీసీ నుండి ఎంపీపీ పదవిని అధిష్టించారు.విశ్లేషకులు చెబుతున్నట్లు ‌ “అది యాదృచ్ఛికం కాదు, మనోజ్ రెడ్డి రాజకీయ చాతుర్యానికి నిదర్శనం” అంటున్నారు. “ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్య, బుల్లెట్ దిగిందా లేదన్నది ముఖ్యం” అన్నట్టు ‌ ఆయన గెలుపు మండల రాజకీయాల్లో సంచలనంగా నిలిచింది.ఇక ఈసారి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మారేపల్లి గ్రామానికి ఎస్సీ సర్పంచ్, ఎస్టీ ఎంపీటీసీ రిజర్వేషన్లు రావడంతో పరిస్థితి మరింత ఆసక్తికరంగా మారింది. రిజర్వేషన్లు కొనసాగుతాయా, మారుతాయా అనేది ఇంకా స్పష్టత రాలేదు. గ్రామంలో రాజకీయాలు ఇప్పటికీ మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి చుట్టే తిరుగుతున్నాయి అనే విషయంలో మాత్రం ఎవరూ సందేహం వ్యక్తం చేయడం లేదు. మేధావి వర్గం, యువత, రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పని చేసిన అనుభవజ్ఞులు ఆయన వెంటే ఉన్నారు. పెద్దమనుషుల అండదండలతో ఆయన భవిష్యత్ వ్యూహాలు ఏ దిశగా సాగుతాయో చూడాల్సి ఉంది.మారేపల్లి మనోజ్ రెడ్డి మార్కు రాజకీయాలు మరోసారి కొండాపూర్ మండల రాజకీయాల్లో ప్రధాన చర్చగా నిలవడం ఖాయం. స్థానిక సమస్యలు, కొత్త రిజర్వేషన్లు, రాజకీయ సమీకరణాలు ‌ ఇవన్నీ కలిసొచ్చే సమయానికి ఎన్నికల రంగం మరింత రసవత్తరంగా మారనుంది.



# సదర్ వేడుకల్లో సందడి చెసిన చింత సాయినాథ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డిలో సదర్ వేడుకలు ఘనంగా జరిగాయి. సదర్ ఉత్సవాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని సందడి చేశారు. దున్నరాజులపై ఊరేగిన సాయినాథ్ ప్రజలను ఉత్సాహపరిచారు. దున్న రాజుల విన్యాసాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుల మతాలకు అతీతంగా సదర్ వేడుకల్లో పాల్గొన్నారని చింత సాయినాథ్ అన్నారు. సదర్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శ్రవణ్ రెడ్డి, మోహన్ సింగ్, సోము, శ్రీహరి,హరివర్ధన్ రెడ్డి సదర్ ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోరీ




**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రా కాలనిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చోరీ చోటుచేసుకుంది. అర్ధరాత్రి దుండగులు ఆలయంలో ప్రవేశించి బంగారం, వెండితో పాటు హుండీలలో భక్తులు సమర్పించిన నగదును దొంగలించారు. అక్కడి నుండి పరారు కావాల నుకున్న దుండగులు బీట్ నిర్వహిస్తున్న పోలీసులను గమనించి నగదు, నగలు వదిలి పారిపోయారు.



గురువారం పోలీసులు ఆలయాన్ని సందర్శించారు. క్లూస్ టీమ్ రంగప్రవేశం చేసింది. ఆలయ అధ్యక్షులు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ దుండగులు దోచుకున్న నగదు, సొమ్మును పోలీసులను చూసి వదిలి పారిపోయారని, ఎలాంటి నష్టం జరగలేదని చెప్పారు. ఇక ముందు ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నామవి పోలీసులు తెలిపారు.

# దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్ నార్సింగ్ ఓం కన్వెన్షన్ లో మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారి తండ్రి దివంగత తన్నీరు సత్యనారాయణ గారి దశ దినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# అట్టహాసంగా సదర్ సమ్మేళనం

## 18 దున్న రాజు లతో విన్యాసాలు సదర్ సమ్మేళనం లో శ్రీ కృష్ణుడి భజన పాటలు పాడి అలరించిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

బుధవారం సంగారెడ్డిలో సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.గొల్ల కురుమ ల తరపున చెర్యాల ఆంజనేయులు కుర్మ యాదవ్ ను "సుడా" చైర్మెన్ ను చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రి దామోదర్ రాజ నర్సింహ కు చెప్పడం జరిగింది ఈ కార్తీక పౌర్ణమి రోజు అందరికీ శుభాకాంక్షలు కార్తీక పౌర్ణమి పండుగ రోజు సదర్ ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరం కుర్మ గొల్ల యాదవులు మొదటి నుండి నాతో ఉన్నారు. మొన్ననే రేవంత్ కు చెప్పిన కుర్మ గొల్ల యాదవుల తరపున ఆంజనేయులు కు సుడా చైర్మెన్ ఇవ్వాలని కోరిన దామోదర్ కు, మహేష్ కుమార్ గౌడ్ కు సైతం ఆంజనేయులు కు పదవి ఇవ్వడండని చెప్పడం జరిగింది ఆట పాటలతో , దున్న రాజు లతో సంబరాలు జరుపు కుంటున్నానుమొన్న దసరా రోజు కూన సంతోష్ ను చైర్మెన్ చేస్తానని చెప్పినయాదవుల లో ప్రదీప్, శ్రీశైలం, బాలు, నాగు , ప్రశాంత్ , ఒగ్గు సతీష్ ఉన్నారు. వారికి రాజకీయ అవకాశాలు వుంటాయి. నన్ను జగ్గారెడ్డి అనే పిలవండి.. పులి , సింహం అని పిలవ కుంది ప్రతీ పనికిమాలిన వాడు, పులి సింహం అని పిలిపించుకు న్నారు నా ఒరిజినల్ పుట్టుక అదే, సింహం, పులి పుట్టుక కుర్మ గొల్ల లతో పాటు అన్ని కులాలు కలిపి ఇంత గొప్పగా సదర్ చేసుకుంటున్నారు మిమ్మల్ని చూస్తే నాకు ఆనందం వేస్తోందిదర్ సంబురాల్లో కృష్ణుడి పాట పాడి అలరించిన జగ్గారెడ్డి దున్నరాజు పై నిలబడి, యాదవుల తో కలిసి డాన్స్ చేసిన జగ్గారెడ్డి ఆహుతులను అలరించారు.



# సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలి...

**పటాన్ చెరు మేజర్ న్యూస్**

## సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి వేణుగోపాల్ రెడ్డి



సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలి అదేవిధంగా సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలి అని సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి వేణుగోపాల్ రెడ్డి వెల్లడించారు. గురువారం పటాన్చెరువు పట్టణ పరిధిలోని బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భాను స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ సైబర్ నేరాలపై అవగాహనతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు కల్పించారు.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పార్ట్ టైం జాబ్ నగదు ఇన్వెస్ట్ చేస్తే లాభాలు ఇస్తామని స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ డిజిటల్ అరెస్టులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు..ఎక్కడైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుజ్జపు మచ్చేందర్

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



మాజీ మంత్రి, సిద్దిపేట స్థానిక శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ దశదినకర్మ కార్యక్రమంలో గురువారం పాల్గొని, వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, హరీష్ రావు ని పరామర్శించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుజ్జపు మచ్చేందర్ ఈ కార్యక్ర మంలో నారాయణఖేడ్ మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రారం, తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్, కాంగ్టి మండల పార్టీ అధ్యక్షులు గంగారం, నమ్లిమేట్ తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, అలికన్పల్లి తాజా మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, అలాగే జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, తుకారాం శ్రీనివాస్, అభి తదితరులు పాల్గొన్నారు.

# తన్నీరు సత్యనారాయణ రావు గారి మరణం బాధాకరం

**తొగుట:**

మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారి తండ్రి సత్యనారాయణరావు గారి మరణం బాధాకరమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. సత్యనారాయణ రావు గారి దశదిన ఖర్మ నార్సింగి లోని ఓం కన్వెన్షన్ లో జరగగా ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి, తన్నీరు హరీష్ రావు గారితో పాటు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు గారిని కలిసి విచారం వ్యక్తం చేశారు.



# ఒకేషనల్ జాబ్ మేళాలో, తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ కళాశాల, విద్యార్థుల విజయకేతనం.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని పోతుల బొగడ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ కళాశాల విద్యార్థులు ఒకేషనల్ జాబ్ మేళాలో పాల్గొని విజయం సాధించినట్లు ,ప్రిన్సిపాల్ ఎం దీన తెలిపినారు .ఉప్పల్ లోని ఉన్నత పాఠశాలలో ,వివిధ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించినాయి. సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 250 మంది విద్యార్థులు ఎంపిక అయినారు. వట్టిపల్లి మండలంలోని పోతుల బొగుడ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ విద్యార్థులు నలుగురు పాల్గొనగా! ముగ్గురు విద్యార్థులు ఉద్యోగ అవకాశం పొందినారు .ఈ కార్యక్రమంలో ఒకేషనల్ టీచర్ ఏ అనిల్ కుమార్, పి శ్రీశైలం, ప్రిన్సిపాల్ ఎం దీన, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడు మృతి

**కొండపాక మేజర్ న్యూస్....**



. యువకుడు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది కుకునూరుపల్లి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కొండపాక గ్రామానికి చెందిన తాడ్కపల్లి రాజు 27 సంవత్సరాలుతన ఇంటిలో ఫ్యానుకు ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు రాజు తన ఇంటి నిర్మాణం కోసం ప్రైవేట్ బ్యాంకులో తొమ్మిది లక్షలు అప్పు తీసుకొని నిర్మాణం చేసుకున్నారు నెలకు బ్యాంకులో కట్టవలసిన 14వేల రూపాయలు కిస్తి కట్టవలసి ఉండగా గతనెల రోజుల నుండి ఏమి పని లేకపోవడంతో బ్యాంకులో కట్టవలసిన కిస్తీ డబ్బులు లేకపోవడంతో మృతునినానమ్మ లచ్చవను డబ్బులు అడగడంతో నాకు జ్వరం వచ్చి నేను ఎక్కడికి పోలేక పోతున్నానని నీవు పని చేయకుండా కిస్తీ ఎలా కడతావని మందలించడంతో మనస్థాపానికి గురైమృతి చెందినట్లు తెలిపారు మృతునిఅక్క జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు మా తమ్ముని చావుకు ఎవరు బాధ్యులు కారని ఆమె తెలిపినట్లు తెలిపారు

# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఔరంగానగర్ గ్రామంలో నీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో గురువారం నాడు రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా సంగారెడ్డి ద్వారా పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు మరియు బ్యాగ్స్ నోట్ బుక్స్ అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి మనయ్య మరియు రోటరీ క్లబ్ అధ్యక్షులు కిషన్ సెక్రెటరీ అంజయ్య సభ్యులు రిటైర్డ్ ఎంఈఓ అంజయ్య వేణుగోపాల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం ఔరంగానగర్ తాజా మాజీ సర్పంచ్ దండు నాగార్జున గ్రామ పెద్దలు రాజేందర్ పాటిల్ కృష్ణయ్య నాగరాజు ఆంజనేయులు అంగన్వాడి టీచర్ సునీత మల్లమ్మ నాగులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఒక వ్యక్తి రోజుకు ఎన్ని సార్లు తినాలి..

ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకి ఎన్నిసార్లు తినాలి..? కొందరు ఒకసారి తింటే ఇంకొందరు మూడు, నాలుగుసార్లు తింటారు. రోజుకు ఒక్కసారి తింటే బరువు తగ్గుతారా..? మరి చిన్న చిన్న మీల్స్‌గా నాలుగైదు సార్లు తినే పద్ధతి నిజంగానే బెస్టా..? దీనిపై అసలు ఆరోగ్య నిపుణులు ఏమంటున్నార..? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం..హెల్దీగా ఉండాలంటే మంచి ఫుడ్ తినాలి.. ఇది అందరికీ తెలిసిందే.. ఇక్కడి వరకు బాగానే ఉంది.. అయితే రోజుకు ఎన్నిసార్లు భోజనం చేయాలి అనే విషయంలో మాత్రం చాలామందికి సందేహాలు ఉంటాయి. కొందరు రోజుకు ఒక్కసారి తింటే, మరికొందరు రెండు, మూడు లేదా అంతకంటే ఎక్కువసార్లు తింటుంటారు. అసలు ఒక వ్యక్తి ఎన్నిసార్లు తింటే ఆరోగ్యకరమో, ఏ పద్ధతి మంచిదో నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం. సమతుల్య భోజనమే కీలకం రోజులో మీరు ఎన్నిసార్లు తింటున్నారు అనేది పెద్ద లెక్క కాదు.. మీ శరీరానికి సమతుల్య భోజనం, ఆరోగ్యకరమైన పోషకాలు అందుతున్నాయా లేదా అన్నదే ప్రధానం. మీ శరీరానికి అనుగుణంగా రోజుకు రెండు నుండి మూడుసార్లు భోజనం చేయడం ఉత్తమం.ముఖ్యంగా బ్రేక్‌ఫాస్ట్ అస్సలు మిస్ అవ్వద్దు. పొట్టను ఆకలితో ఎక్కువసేపు ఉంచకండి..మీ ప్లేట్‌లో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు ఉండేలా చూసుకోండి. రోజుకు ఒకసారి మాత్రమే తింటే వచ్చే సమస్యలు కొందరు బరువు తగ్గడానికి రోజుకి ఒకేసారి ఫుల్‌గా తింటారు. దీని వల్ల వెయిట్ తగ్గినట్టే అనిపిస్తుంది కానీ ఇది రిస్క్‌తో కూడిన పద్ధతి. శారీరక శ్రమ అధికంగా చేసేవారు లేదా మధుమేహ వ్యాధిగ్రస్తులు ఇలా ఒక్కసారి మాత్రమే తినడం వలన తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. మీరు ఒక్కసారి మాత్రమే తిన్నా, ప్రతి 2-3 గంటలకోసారి కొద్దిగా నట్స్, పండ్లు లేదా క్యారెట్లు తినడం మర్చిపోవద్దు. లేదంటే బాడీలో పోషకాలు తగ్గి ఇబ్బంది పడతారు. రోజుకు నాలుగైదుసార్లు తినడం మంచిదేనా? కొందరు రోజుకు నాలుగు లేదా ఐదు సార్లు తింటారు. ప్రతిసారీ తక్కువ పరిమాణంలో తినడం నిజానికి సూపర్ మెథడ్. దీనివల్ల మీ జీవక్రియ స్పీడ్‌గా పనిచేస్తుంది. బాడీకి ఎనర్జీ రెగ్యులర్‌గా అందుతుంది. కానీ ఎక్కువ సార్లు మంచిది కదా అని అని ఎక్కువగా తినేయకండి.. అప్పుడు బరువు ఈజీగా పెరిగిపోతారు. జంక్ ఫుడ్, స్వీట్లు జోలికి వెళ్లకపోవడం చాలా బెటర్. మీ లైఫ్‌స్టైల్‌కి ఏది సెట్ అవుతుందో చూసుకొని, ఆరోగ్యకరమైన ఫుడ్ ఉండేలా ప్లాన్ చేసుకోండి.



# వాట్సాప్‌లో స్పామ్ మెసేజ్‌లు ఇబ్బంది పెడుతున్నాయా?

వాట్సాప్‌లో స్పామ్ మెసేజెస్/ కాల్స్ చాలామందిని ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటి స్పామ్ కాల్స్ ద్వారా రకరకాల సైబర్ మోసాలకు అవకాశం ఉంటుంది. అయితే వీటిని అరికట్టడానికి వాట్సాప్ లో కొన్ని ప్రైవసీ ఫీచర్స్ ఉన్నాయి. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్‌ను డీఫాల్ట్‌గా సైలెంట్ చేసేలా సెట్టింగ్స్ మార్చుకోవచ్చు. అదెలాగంటే..

వాట్సాప్‌లో వచ్చే స్పామ్ కాల్స్ లేదా మెసేజెస్ ఇబ్బంది పెడుతున్నాయా? అయితే మీరు వాట్సాప్‌లో కొన్ని సెట్టింగ్స్ మార్చుకోవడం ద్వారా వాటికి అడ్డుకట్ట వేయొచ్చు. స్పామ్ మెసేజెస్‌ను అలాగే వదిలేస్తే.. అవి మరింత ఎక్కువ అవ్వడమే కాకుండా కొన్నిసార్లు తెలియకుండా మోసాల బారిన పడే అవకాశం ఉంటుంది. కొన్నిసార్లు తెలియని వాళ్లు కూడా వాట్సాప్ గ్రూపుల్లో యాడ్ చేస్తుంటారు. ఇలాంటి స్పామ్ ను ఎలా అరికట్టాలో ఇప్పుడు తెలుసుకుందాం.

కాల్స్ రాకుండా..

ముందుగా వాట్సాప్ యాప్‌ను అప్‌డేట్ చేసుకుని.. తర్వాత సెటింగ్స్‌లో ప్రైవసీలోకి వెళ్తే కాల్స్ ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే 'సైలెన్స్ అన్‌నోన్ కాలర్' ఫీచర్ కనిపిస్తుంది. దీన్ని ఎనేబుల్ చేసుకుంటే తెలియనివారి నుంచి వచ్చే కాల్స్ కేవలం లాగ్స్‌లో మాత్రమే కనిపిస్తాయి, రింగ్ అవ్వవు.

గ్రూపుల్లో చేర్చకుండా..ఇకపోతే 'చూజ్ హూ కెన్ కాంటాక్ట్ యూ' అనే ప్రైవసీ ఫీచర్ ద్వారా మిమ్మల్ని వాట్సాప్ గ్రూప్‌ల్లో చేర్చకుండా అడ్డుకోవచ్చు. అలాగే 'కంట్రోల్ యువర్ పర్సనల్ ఇన్ఫో' అనే ఆప్షన్‌తో ప్రొఫైల్ ఫొటో, లాస్ట్ సీన్ స్టేటస్, రీడ్ రిసీప్ట్స్‌ను ఎవరెవరు చూడవచ్చో సెట్ చేసుకోవచ్చు.హ్యాక్ చేయకుండా..ఇకపోతే 'యాడ్ మోర్ ప్రైవసీ టు యువర్ చాట్స్' ఆప్షన్ ద్వారా ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్టెడ్ బ్యాకప్స్‌ను ఎనేబుల్ చేసుకోవచ్చు. 'యాడ్ మోర్ ప్రొటెక్షన్ టు యువర్ అకౌంట్' సెట్టింగ్ ద్వారా వాట్సాప్‌లో టూ-స్టెప్ వెరిఫికేషన్‌ను ఎనేబుల్ చేసుకోవచ్చు. వాట్సప్ డేటా హ్యాక్ అవ్వకుండా ఈ ఫీచర్ అడ్డుకుంటుంది. అలాగే పర్సనల్ వాట్సాప్ చాట్స్ ఎవరికి కనిపించకుండా హిడెన్ అండ్ లాక్ చాట్స్ ఆప్షన్ కూడా వాట్సాప్ లో ఉన్నాయి. వీటిని యాక్టివేట్ చేసుకోవడం ద్వారా వాట్సాప్ లో మీ ప్రైవసీ సేఫ్ గా ఉంటుంది.




### శాంసంగ్ సరికొత్త ట్రై ఫోల్డ్ ఫోన్!

ప్రస్తుతం మార్కెట్లో ఫోల్డబుల్ ఫోన్ల హవా నడుస్తోంది. అయితే ఇప్పుడున్న ఫోల్డబుల్ ఫోన్స్ అన్నీ కేవలం ఒకసారి మాత్రమే ఫోల్డ్ అవుతాయి. కానీ, శాంసంగ్ తీసుకురానున్న ట్రై ఫోల్డ్ ఫోన్ ను రెండు సార్లు మడతపెట్టొచ్చు. అంటే ఫోన్ లో మూడు స్క్రీన్స్ ఉంటాయన్న మాట. ఈ ఫోన్ డిజైన్ ఇంకా ఫీచర్లు ఎలా ఉంటాయంటే.. ఫోల్డబుల్ ఫోన్స్ లో కొత్త డిజైన్ ను తెరతీస్తూ శాంసంగ్ ట్రై ఫోల్డ్ ఫోన్ ను తీసుకురాబోతోంది. ఈ ఫోన్ మడత పెడితే 6 అంగుళాల మొబైల్ లా ఉంటుంది. ఓపన్ చేస్తే ట్యాబ్ అంత సైజులోకి మారిపోతుంది. ఈ ఏడాది చివరి నాటికి శాంసంగ్ తన మొట్టమొదటి ట్రైఫోల్డ్ ఫోన్‌ను విడుదల చేయనుందినున్నట్లు టెక్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఈ ఫోన్ గురించిన మరిన్ని డీటెయిల్స్ లోకి వెళ్తే.. లార్జెస్ట్ డిస్‌ప్లే శాంసంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ మొబైల్ త్రీ-ఫోల్డింగ్ డిజైన్‌తో వస్తుంది. ఇది పూర్తిగా తెరిచినప్పుడు 10 అంగుళాల కంటే పెద్ద అమోలెడ్ స్క్రీన్ గా మారుతుంది. ఇది యూజర్లకు ట్యాబ్ వంటి అనుభవాన్ని అందిస్తుంది. ఫోన్ ను మడిచినప్పుడు కవర్ డిస్‌ప్లే 6.5-అంగుళాలు ఉంటుంది. స్పెసిఫికేషన్లు ఇక ఫోన్ ఫీచర్ల విషయానికొస్తే ఇందులో స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్ ఉండే అవకాశం ఉంది. ట్రై-ఫోల్డ్ డిజైన్ కారణంగా, ఇది రెండు లేదా మూడు బ్యాటరీ యూనిట్లు కలిగి ఉండొచ్చు. మొత్తం బ్యాటరీ కెపాసిటీ 6000 కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా. కెమెరా విషయానికొస్తే ఇందులో ప్రైమరీ కెమెరా, అల్ట్రా-వైడ్, టెలిఫోటో లెన్స్‌లను కలిగి ఉంటుంది.

# పిగ్ బుచరింగ్ సైబర్ స్కామ్!



ఈ మధ్యకాలంలో రోజుకో కొత్తరకం సైబర్ స్కామ్ పుట్టుకొస్తుంది. మోసం చేయడానికి కొత్తకొత్త ఎత్తుగడలు ఆలోచిస్తున్నారు సైబర్ నేరగాళు . ఏదో ఒక ఆశ చూపి మాయ చేసే ప్రయత్నం చేస్తున్నారు. దీన్నే 'పిగ్ బుచరింగ్' స్కామ్ అంటున్నారు. ముఖ్యంగా మనదేశంలో కోట్ల సంఖ్యలో ఈ మోసాలు జరుగుతున్నట్టు నిపుణులు గుర్తించారు. ఈ మోసాలు ఎలా ఉంటాయంటే..

ఏదో ఒక ఆశ చూపి మోసం చేయాడాన్నే 'పిగ్ బుచరింగ్' స్కామ్ అంటారు. సమాజంలో ఎక్కువ శాతం మంది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెలుసుకుని దానికి తగ్గట్టుగా రకరకాల ఆశలు చూపడం ఈ స్కామ్‌లో భాగం. ఉదాహరణకు ఉద్యోగాల పేరుతో మోసం చేయడం, క్రిప్టో పెట్టుబడుల పేరుతో డబ్బు కాజేయడం లాంటివన్న మాట. ఈ తరహా స్కామ్‌లు పక్కా ప్లానింగ్‌తో జరుగుతాయి. ముందుగా వ్యక్తుల అన్ని వివరాలు తెలుసుకుని దానికి తగ్గట్టుగా అడుగులు వేస్తారు.

పక్కా ప్లానింగ్

ఈ స్కామ్ పక్కా ప్లానింగ్ తో జరుగుతుంది. ఇది స్కామ్ అన మీరు కనిపెట్టలేని విధంగా ఉంటుంది. ఎందుకంటే ఈ తరహా స్కామర్లు మోసం కంటే ముందుగా నమ్మకాన్ని చూరగొంటారు. ఫేక్ ప్రొఫైల్స్‌తో జాబ్ రిక్రూట్‌మెంట్ కంపెనీ అని లేదా ఇన్వెస్ట్‌మెంట్ ఏజెన్సీ అని నమ్మించే ప్రయత్నం చేస్తారు. దానికోసం ఫేక్ వెబ్‌సైట్లు, వాట్సాప్ గ్రూప్స్ వంటివి కూడా క్రియేట్ చేస్తారు. జరిగేదంతా నిజమని నమ్మేలా చేసి ఆ తర్వాత అసలు స్కామ్ అమలు చేస్తారు.

వీళ్లే టార్గెట్ పార్ట్ టైమ్ జాబ్స్, విదేశాల్లో జాబ్ ఆఫర్స్, విదేశాల్లో పనులకు కుదర్చడం, క్రిప్టో పెట్టుబడులు, ఆయిల్ ట్రేడింగ్.. ఇలా రకరకాల విధాలుగా ఈ స్కామ్స్ జరుగుతాయి. నేరుగా కాకుండా ఇతర మార్గాల్లో ఉద్యోగాలు వెతికేవాళ్లు, విదేశాలకు వెళ్లి పనిచేయాలకునేవాళ్లు, తక్కువ టైంలో ఎక్కువ డబ్బు ఆశించేవాళ్లు, బెట్టింగ్, క్రిప్టో ట్రేడింగ్ వంటివి చేసేవాళ్లను నేరగాళ్లు టార్గెట్‌గా చేసుకుంటారు. ఇది దొంగ మార్గం అని చెప్తూనే.. తక్కువ టైంలో ఎక్కువ సంపాందించొచ్చని నమ్మిస్తారు. అలా డిపాజిట్లు, పెట్టుబడుల పేరుతో డబ్బు కాజేయడం, విదేశాలకు తీసుకెళ్లి మోసగించడం వంటివి చేస్తుంటారు.జాగ్రత్తలు ఇలా.. ఉద్యోగాలు, పెట్టుబడుల కోసం సురక్షితమైన మార్గాలను వెతకాలే తప్ప షార్ట్‌కట్స్ కోసం చూడకూడదు. ముఖ్యంగా మోసపూరితమైన మార్గాల జోలికి వెళ్లకూడదు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లకు రిప్లై ఇవ్వకూడదు. అలాంటి వాటిని వెంటనే బ్లాక్ చేయాలి. ఎలాంటి లింక్స్‌పై క్లిక్ చేయకూడదు.వ్యక్తుల అత్యాసను ఆసరాగా చేసుకుని ఎక్కువ మోసాలు జరుగుతుంటాయి. కాబట్టి అత్యాసకు పోకుండా జాగ్రత్తగా ఆలోచించడం అలవాటు చేసుకోవాలి.జాబ్ లేదా ఇన్వెస్ట్‌మెంట్స్ పేరుతో ఎవరైనా ఆశ చూపితే కచ్చితంగా అనుమానించాలి. ఉద్యోగాలు, పెట్టుబడుల కోసం బోలెడు ప్లాఫామ్స్ అందుబాటులో ఉన్నాయి. కావాలంటే వాటిని వాడుకోవచ్చు.ఇకపోతే ఎవ్వరితోనూ బ్యాంక్ వివరాలు, ఆధార్, పాన్ వివరాలు, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దు. మోసపోతున్నట్టు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

# సమస్య వెంటనే పరిష్కరించాలి.....



## జిల్లా కలెక్టర్..... హైమావతి

సిద్ధిపేట ప్రతినిధి/ వర్గల్ , మేజర్ న్యూస్.......

మండల కేంద్రంలో టిజిఐఐసి కేటాయించిన భూమిలో పలు కంపెనీలకు కేటాయించిన సర్వే నంబర్ లు 1641, 1642 సర్వే నంబర్లలో పట్టదారులకు ఆయా కంపెనీలకు భూ హద్దుల విషయంలో సమస్య తలెత్తిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో గురువారం రోజున పరిశీలించారు. సర్వే అధికారులు రెండు సర్వే నంబర్లలో సర్వే నిర్వహించి హద్దులు పెట్టాలని ఏడి సర్వే ల్యాండ్ వినయ్ కుమార్ ను ఆదేశించారు. పరిశ్రమ అధికారులకు, పట్టాదారులకు ఎవ్వరికీ కూడా అన్యాయం జరగకుండా సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట టిజిఐఐసి ఎండి కాశి రెడ్డి, ఆర్డీఓ చంద్రకళ, తహసిల్దార్ రఘువీర్, సర్వే, రెవెన్యూ, ఆయా కంపెనీ ప్రతినిధులు, రైతులు తదితరులు ఉన్నారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. పెద్ద ఆసుపత్రి కావున ఓపి పెంచాలని మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. పాత ఆసుపత్రి నుండి పర్నిచర్ షిఫ్ట్ చేయించాలని, మెడిసిన్ కొరత లేకుండా సప్లై చేయాలని డి ఎం అండ్ ఎచ్ ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. ఆసుపత్రిలో నీటి లీకేజీ సమస్యలు ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని ఈఈ పీఆర్ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.

# నేడు “వందేమాతరం” సామూహిక గీతాలాపన.

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి

మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ వందే మాతరం” జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7న (శుక్రవారం) సంగారెడ్డి కలెక్టరేట్ జిల్లా కార్యాలయల ఆవరణలో ఉదయం 10 గంటలకు సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్, గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఎయిడెడ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థలు ఉదయం 10 గంటలకు వందేమాతర గేయాన్ని ఆలపించాలని సూచించారు.ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగావందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమం అనంతరం సంబంధిత ఫోటోలు,వివరాలను అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందని అధికారులను ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదంలో బైక్ ఢీకొని వ్యక్తి మృతి

జిన్నారం మేజర్ న్యూస్:



బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు అంబేద్కర్ కాలనీ వద్ద బైక్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. సిఐ ఎం.రవీందర్ రెడ్డి కథనం ప్రకారం... బొల్లారం కు చెందిన సర్దార్ తులసి సింగ్ (38) గురువారం ఉదయం 8:30 గంటలకు కాలకృత్యాలు తీర్చుకునేందుకు సర్వీస్ రోడ్డు లోని అంబేద్కర్ కాలనీ వైపు వెళుతుండగా బచ్చుగూడ కు చెందిన ఎర్వ సాయి మౌనిందర్ రెడ్డి గండిగూడెం నుంచి బొల్లారం వైపు అజాగ్రత్తగా వేగంతో నడుపుకుంటూ సర్దార్ తులసి సింగ్ ను ఢీకొట్టాడు. దీంతో తీవ్ర గాయాల పాలైన తులసి సింగును స్థానికులు పోలీసులకు సమాచారం అందించి సమీపంలోని మమత ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సర్దార్ సింగ్ మృతి చెందాడు. మృతుడి భార్య సర్దార్ దేవి ఫిర్యాదు మేరకు బొల్లారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి.....

మద్దూర్/మేజర్ న్యూస్....



కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మద్దూర్ ఎంపీడీవో సోమిశెట్టి రామ్మోహన్ సూచించారు. గురువారం మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని పరిశీలించి రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు కాంటాలు నిర్వహించి మిల్లులకు తరలించాలని సూచించారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో సి ఆర్ వాల్ పద్ధతి ద్వారా నిర్మించే ఇండ్లను పరిశీలించి ఇంటి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వివరాల సేకరణ



రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన తీగల స్వామి గౌడ్,రోడ్డు వెడల్పు లో భాగంగా అతని ఇల్లు కోల్పోవడం జరిగింది. అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గౌడ కులస్తుడైన ఆయన కులవృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నాడు. అతనికి ఉన్న కాస్త ఇల్లు రోడ్డు వెడల్పులు తొలగించడం జరిగింది. రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన వారికి ఇల్లు నిర్మిస్తామని గ్రామ సభలో గ్రామ కార్యదర్శి తీర్మానం చేయడం జరిగింది. తీర్మానం చేసి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడంతో పలుమార్లు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవడంతో ఇట్టి విషయాని పై గురువారం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ఇంటి స్థల వివరాలను సేకరించి పంచనామా చేసుకోవడం జరిగింది. ఇట్టి నివేదిక ను పై అధికారులకు పంపించడం జరుగుతుందని అధికారుల సూచనల మేరకు బాదిత కుటుంబానికి నష్టపరిహారం అందించేలా చూస్తామన్నారు.

# బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి..

రామాయంపేట మేజర్ న్యూస్

బీసీ రిజర్వేషన్ల సాధనకు రాష్ట్ర బిసి జేఏసీ పిలుపు మేరకు నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గురువారం జ్యోతిరావు పూలే విగ్రహం ముందు బీసీ సంఘాల నాయకులు నోటికి నల్ల గుడ్డ కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ... బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు బీసీల హక్కుల కోసం బీసీ సంఘాలు నిరంతర పోరాటం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల శ్రీరామ్, మంగలి లక్ష్మీ నరసింహ, మద్దెల లక్ష్మణ్, రంగ కృష్ణ, మంగలి పరశురాములు,రంగ మల్లేష్,నర్సింలు,బాస భూపాల్,మద్దెల భాను, చాకలి సిద్దయ్య,మన్నే మైపాల్, మన్నేస్వామి,కొమరయ్య , రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కోతుల బెడద నుండి విముక్తి

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల కేంద్రంలో రోజురోజుకు కోతుల బెడద తీవ్రత ఎక్కువ అవుతుందని గ్రామస్తులు ఆందోళన చెందారు. దీంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజా మహేందర్ తన సొంత ఖర్చులతో కోతులను పట్టించే వారిని తీసుకువచ్చి కోతులను పట్టించడం జరుగుతుంది. గతంలో కూడా గ్రామంలో కోతుల తీవ్రత ఎక్కువ ఉండటంతో ఆయన సొంత డబ్బులతోనే పట్టించాడు. అదే స్ఫూర్తితో గ్రామంలో గ్రామస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలనే ఉద్దేశంతోనే మళ్లీ ఆయనే ముందుకొచ్చి కోతులను పట్టించి కోతుల నుండి విముక్తి కల్పించారు.దీంతో గ్రామస్తులు పంజా మహేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. పట్టుకున్నటువంటి కోతులను అడవులలో వదిలిపెడతామని తెలిపారు.



# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ దశ దినకర్మ కార్యక్రమంలో గురువారం పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాజీ మంత్రి ని పరామర్శించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట నారాయణఖేడ్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

